
NRT
AP Non Resident Telugu Society

# E - Magazine
# August 2026 Edition



NRT
AP Non Resident Telugu Society

## Andhra Pradesh Non - Resident Telugu Society
(An Entity of Govt of AP)

NRT
AP Non Resident Telugu Society

# » విషయ సూచిక

**విషయం** **పేజి నెం.**


» ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర 3

» APNRT ఐకాన్ టవర్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన రాష్ట్ర ఎన్నారై మంత్రివర్యులు 7

» విదేశీ చట్టాలు-శిక్షలు
"పాస్పోర్ట్ ఇవ్వండి... తర్వాత తీసుకోండి" అంటే జాగ్రత్త! 9

» ప్రవాసాంధ్ర వైభవం
తైవాన్‌లో తెలుగు వెలుగులు 12

» సమస్య-పరిష్కారం - ఏపీఎన్ఆర్టీ (APNRT) చొరవ:
అత్యవసర సమయంలో రవిచంద్ర రెడ్డి కుటుంబానికి అండగా నిలిచిన APNRT బృందం 14

» APNRTS చొరవతో TTD దర్శనం పేరుతో జరిగిన మోసంపై పోలీసు కేసు నమోదు 16

» మలేషియాలోని తెలుగు ప్రవాసులను ఉద్దేశించి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... 17

» APNRTs సేవలు 19

» అంతర్జాతీయ ప్రయాణికులకు కొత్త సౌలభ్యం 20

» NRIs కోసం Digital KYC - SEBI కీలక ప్రతిపాదన 21

» యూఏఈలోని భారతీయ పౌరులకు advisory జారీ చేసిన భారత కాన్సులేట్ జనరల్ 22

» రాజధాని- అమరావతి
అమరావతి అభివృద్ధిపై ప్రపంచ బ్యాంక్ — ఆసియా అభివృద్ధి బ్యాంక్ సమీక్ష 24

» APNRT వార్తలు
మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC) APNRT సొసైటీ 24/7 హెల్ప్‌లైన్ — ఆగస్టు 2026 అప్డేట్ 25

» ఆంధ్రప్రదేశ్ పర్యాటకం
తలకోన జలపాతం - ప్రకృతి ఒడిలో పరవళ్లు తొక్కే జలధారల సోయగం 27

» పండుగలు విశేషాలు - పండుగల సందడి.. వైవిధ్యాల సమ్మేళనం 30

» ప్రత్యేక వ్యాసం
చేనేత వైభవం.. మంగళగిరి చేనేత — మగ్గంపై అల్లుకున్న మన సంస్కృతి 33

» మేధో మథనం
ఆహారమే ఔషధం.. తైత్తిరీయోపనిషత్తు చూపిన ఆహార సంస్కృతి 36

» మన వంటలు - బందరు హల్వా 41

» ఆంధ్ర సాహిత్యం - మొల్ల-తెలుగు సాహిత్యంలో తొలి మహిళా కవయిత్రుల్లో ఒకరు 43




info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర

» భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ

» అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ



ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని, భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ–దిశ మారబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. . విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఎయిర్ పోర్టుకు నాడు కొబ్బరి కాయ కొట్టాం, నేడు గుమ్మడి


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678



కాయ కట్టాం అలాగే వంశధార–గోదావరి నదులను అనుసంధానిస్తాం అన్నారు.. అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయిందని. మోదీ తన నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి చేస్తామని, 8 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు.

## ఉత్తరాంధ్రకే వలస వచ్చే రోజులొచ్చాయి

ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. మోదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టమని తెలిపారు. 2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యమని అన్నారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార–గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రధాని చేతుల మీదుగానే పోలవరం... అమరావతి

విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

## మోదీ విధానం 'నేషన్ ఫస్ట్'

ప్రపంచం ఐటీ నుంచి ఏఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోదీ లాంటి సమర్థ నాయకుడు అవసరం ఉందని సీఎం అన్నారు. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ను నాలుగో స్థానానికి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు మోదీనేనని అన్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధాల వల్ల భారత దేశంపై ఆ ప్రభావం పడకుండా చూడడంలో ప్రధాని మోదీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో... భారత దేశానికి మోదీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని... ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్ట కాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోదీ ఒక్కరి వల్లే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. మోదీని విమర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి... దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోదీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుణ్ని చూడలేదని, "రైట్ టైమ్... రైట్ ప్లేస్... రైట్ మ్యాన్" మోదీయేనని వ్యాఖ్యానించారు.

## ఎయిర్ పోర్ట్ టెర్మినల్లో కళాకృతులను ఆసక్తిగా తిలకించిన ప్రధాని

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ను ప్రారంభించిన అనంతరం చెక్-ఇన్ హాల్, ఆధునిక ప్రయాణికుల సదుపాయాలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించారు. విమానాశ్రయ మాస్టర్ ప్లాన్, ఏవియేషన్ హబ్, ఏవియేషన్ ఎడ్యుసిటీ నమూనాలను జీఎంఆర్ ప్రతినిధులు వివరించారు. టెర్మినల్లో ఏర్పాటు చేసిన భారీ వీడియో వాల్లో ప్రదర్శించిన ఉత్తరాంధ్ర చరిత్ర, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని తెలుగు కళా సంపదను ప్రతిబింబించే కళాఖండాలను ప్రధాని ఆసక్తిగా తిలకించారు. టెర్మినల్ నుంచి ఓపెన్టాప్ జీపులో సభా వేదికకు చేరుకునే మార్గం మధ్యలో గిరిజన మహిళలు.. విద్యార్థినులు చేసిన థింసా నృత్యంతో ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగత పలికారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు జాతీయ జెండాలు ఊపుతూ కరతాళధ్వనులతో స్వాగతం పలికారు. సభా వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొందూరు


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

ఖాదీ శాలువాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి ఉత్తరాంధ్ర కళా వైభవానికి ప్రతీక అయిన బొబ్బిలి వీణను ప్రధానమంత్రికి జ్ఞాపికగా అందజేశారు. ఓపెన్ టాప్ జీపులో ప్రధాని మోదీ వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉన్నారు. వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కృషితోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ: ప్రధాని ప్రశంసలు

రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్లో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పెట్టుబడులు–ఉపాధి–అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ ప్రశంసించారు.





info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

# APNRT ఐకాన్ టవర్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన రాష్ట్ర ఎన్నారై మంత్రివర్యులు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నారై శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న APNRT ఐకాన్ టవర్ నిర్మాణ పనులను APNRT సొసైటీ అధికారులతో సమీక్షించారు. ఆగస్టు 4వ తేదీన తాడేపల్లిలోని సొసైటీ కార్యాలయంలో తొలుత ఈ సమీక్ష సమావేశం జరిగింది. ప్రాజెక్ట్ మానేజ్మెంట్ అధికారులు నిర్మాణ పురోగతిని పవర్ పాయింట్ ద్వారా రాష్ట్ర మంత్రికి వివరించారు. బేస్మెంట్ నిర్మాణంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు, క్వాలిటీ పరంగా ఏ విధమైన తనిఖీలు నిర్వహిస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం నిర్మాణ పనులు పూర్తి అయ్యేందుకు నిర్మాణపనులు చేపడుతున్న సంస్థకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ టవర్ నిర్మాణానికి అవసరమైన ఎన్నారై నిధులు సేకరించడం, ఖర్చుచేయడం వంటి విషయాలను మంత్రి సమీక్షించారు. అనంతరం అధికారులతో కలసి ఐకాన్ టవర్ నిర్మాణ ప్రాంతానికి వెళ్లి పనులను సమీక్షించారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం నిర్మాణ పనులు పూర్తవుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రమంత్రి వెంట APNRT సొసైటీ ప్రెసిడెంట్ రవికుమార్ వేమూరు, సొసైటీ సీఈఓ పి.కృష్ణమోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678


N₹T
AP Non Resident Telugu Society
ప్రవాసాంధ్రుల సంక్షేమమే
APNRTS లక్ష్యం
ఉచిత సభ్యత్వంతో పొందే సేవలు
ప్రవాసాంధ్ర భరోసా బీమా
ఇంపోర్ట్ & ఎక్స్‌పోర్ట్ గైడెన్స్
పుణ్యక్షేత్రాల్లో VIP దర్శనాలు
ఇండియాకు తిరిగి రావడానికి సహాయం
ఉచిత అంబులెన్స్ సేవలు, ఇతర సేవలు
QR స్కాన్ చేసి ఫ్రీ మెంబర్ షిప్ పొందండి.
24/7
పూర్తి సమాచారం కోసం మా హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించగలరు.
+91 8632340678 | +91 8500027678 | support@apnrts.com | www.apnrts.ap.gov.in

# "పాస్‌పోర్ట్ ఇవ్వండి... తర్వాత తీసుకోండి" అంటే జాగ్రత్త!




గల్ఫ్ దేశాలకు ప్రతి సంవత్సరం వేలాది మంది తెలుగు యువత ఉపాధి కోసం వెళ్తున్నారు. మంచి జీతం, కుటుంబ భవిష్యత్తు, ఆర్థిక స్థిరత్వం కోసం విదేశాలకు అడుగుపెడుతున్న ఈ ప్రవాస జీవితంలో చాలామందికి తెలియని ఒక అత్యంత కీలకమైన అంశం పాస్‌పోర్ట్ భద్రత. ఉద్యోగంలో చేరిన వెంటనే "వీసా ప్రక్రియ పూర్తయ్యే వరకు", "కంపెనీ రికార్డుల కోసం", "భద్రతా కారణాల వల్ల", "ఇమ్మిగ్రేషన్ ఫార్మాలిటీల కోసం" అంటూ ఉద్యోగుల పాస్‌పోర్ట్లు యజమానులు లేదా కంపెనీలు తమ వద్ద ఉంచుకోవడం అనేక చోట్ల కనిపిస్తుంది. పాస్‌పోర్ట్ అనేది భారత ప్రభుత్వానికి చెందిన అధికారిక ప్రయాణ పత్రం. అది ఉద్యోగి వ్యక్తిగత గుర్తింపు పత్రం. ఉద్యోగికి అ వసరమైనప్పుడు దానిని వెంటనే పొందే హక్కు ఉండాలి. పాస్‌పోర్ట్లు ఉద్యోగిపై ఒత్తిడి తీసుకురావడానికో , ఉద్యోగం వదిలి వెళ్లకుండా నిరోధించడానికో నిలిపివేస్తే అది ఉద్యోగిని తీవ్రమైన మానసికమైన ఇబ్బందుల్లోకి నెట్టవచ్చు.

## పాస్‌పోర్ట్ ఎందుకు అంత ముఖ్యమైనది?

గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న భారతీయులకు పాస్‌పోర్ట్ కేవలం విదేశీ ప్రయాణ పత్రం మాత్రమే కాదు. అది వారి చట్టబద్ధమైన గుర్తింపు.

ఈ క్రింది పరిస్థితుల్లో పాస్‌పోర్ట్ అత్యవసరం అవుతుంది.

- కుటుంబంలో మరణం లేదా తీవ్రమైన అనారోగ్యం కారణంగా అత్యవసరంగా భారత్కు రావాల్సి వచ్చినప్పుడు.



- కొత్త వీసా లేదా రెసిడెన్సీ (Residence Permit) ప్రక్రియల సమయంలో.
- భారత రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ సేవలు పొందేటప్పుడు.
- బ్యాంకు ఖాతాలు, రుణాలు లేదా ఇతర అధికారిక ప్రక్రియల కోసం.
- ఉద్యోగ మార్పు లేదా దేశం విడిచి వెళ్లే (Exit) సమయంలో.
- పోలీసు, కోర్టు లేదా ఇతర ప్రభుత్వ అధికారుల ముందు గుర్తింపు చూపాల్సిన సందర్భాల్లో.
- ఇలాంటి సమయంలో పాస్పోర్ట్ కంపెనీ వద్ద ఉండి తిరిగి ఇవ్వకపోతే ఉద్యోగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.

గల్ఫ్ దేశాలన్నింటిలో ఒకే విధమైన చట్టాలు ఉండవు. ప్రతి దేశానికి కార్మిక చట్టాలు, ఇమ్మిగ్రేషన్ నిబంధనలు వేర్వేరుగా ఉంటాయి. కొన్ని సందర్భాల్లో ఉద్యోగి స్వచ్ఛందంగా, తాత్కాలికంగా పాస్పోర్టును కంపెనీకి అప్పగించవచ్చు. కానీ అవసరమైనప్పుడు తిరిగి ఇవ్వకుండా నిలిపివేయడం, ఉద్యోగిని బలవంతపెట్టడం, బెదిరించడం లేదా ఉద్యోగంపై ఒత్తిడి తీసుకురావడానికి పాస్పోర్టును ఉపయోగించడం అనేక దేశాల్లో కార్మిక చట్టాలకు విరుద్ధంగా పరిగణించబడే అవకాశం ఉంది. ప్రతి వివాదం ఉద్యోగ ఒప్పందం, స్థానిక చట్టాలు, సంబంధిత దేశ కార్మిక శాఖ విధానాలు, న్యాయస్థానాల నిర్ణయాల ఆధారంగా పరిష్కరించబడుతుంది.

కృష్ణా జిల్లాకు చెందిన ఒక యువకుడు గల్ఫ్ దేశంలోని ఒక నిర్మాణ సంస్థలో ఉద్యోగంలో చేరాడు. కంపెనీ "వీసా ప్రక్రియ పూర్తయ్యే వరకు" అంటూ పాస్పోర్ట్ తీసుకుంది. కొద్ది నెలల తర్వాత అతని తండ్రి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడంతో వెంటనే భారత్కు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే కంపెనీ అనుమతి లేకుండా పాస్పోర్ట్ ఇవ్వబోమని చెప్పింది. ఫలితంగా అతను కొన్ని రోజులపాటు స్వదేశానికి రాలేకపోయాడు. మరో ఉద్యోగి ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగం కంటే మెరుగైన ఉద్యోగ అవకాశాన్ని పొందాడు. కానీ ప్రస్తుత యజమాని పాస్పోర్ట్ ఇవ్వకుండా ఆలస్యం చేశాడు. దాంతో అతనికి కొత్త కంపెనీలో చేరే అవకాశం లేకుండా పోయింది. తరువాత కార్మిక శాఖ సహాయంతో ఈ సమస్య పరిష్కరించబడింది.

## పాస్పోర్ట్ పోగొట్టుకుంటే ఏమి చేయాలి?

విదేశాల్లో పాస్పోర్ట్ పోగొట్టుకోవడం ఆందోళన


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

కలిగించే విషయమే అయినప్పటికీ, సరైన చర్యలు తీసుకుంటే సమస్యను పరిష్కరించుకోవచ్చు.
వెంటనే ఈ చర్యలు తీసుకోవాలి.

- స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు చేయాలి.
- పోలీస్ రిపోర్ట్ ప్రతిని తీసుకోవాలి.
- యజమాని లేదా స్పాన్సర్కు వెంటనే సమాచారం ఇవ్వాలి.
- భారత రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ను సంప్రదించాలి.
- అత్యవసర ప్రయాణం అవసరమైతే ఎమర్జెన్సీ సర్టిఫికేట్ లేదా కొత్త పాస్పోర్ట్ కోసం దరఖాస్తు చేయాలి.
- కొత్త పాస్పోర్ట్ వచ్చిన తరువాత వీసా, రెసిడెన్సీ, ఇమ్మిగ్రేషన్ రికార్డులను నవీకరించాలి.

మీ నిర్లక్ష్యమే మిమ్మల్ని మరింత ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉంది. ప్రవాసులలో ఎక్కువమంది. పాస్పోర్ట్ కోల్పోయిన సందర్భంలో పోలీసులకు రోజుల తరబడి ఫిర్యాదు చేయకపోవడం చేస్తుంటారు. అవసరమైన పత్రాలు కనీసం డిజిటల్ కాపీల రూపంలో భద్రపరచకపోవడం, పాస్పోర్ట్ గడువు ముగియబోతున్నా నిర్లక్ష్యం చేయడం వంటి తప్పులు అస్సలు చేయకండి.

ముందస్తు జాగ్రత్తల కోసం ప్రతి ప్రవాస భారతీయుడు ఈ అలవాట్లు తప్పనిసరిగా పాటించాయాల్సిందిగా APNRT విజ్ఞప్తి చేస్తుంది.

- పాస్పోర్ట్ స్కాన్ కాపీని మొబైల్, ఈమెయిల్, క్లౌడ్లో భద్రపరచుకోవాలి.
- పాస్పోర్ట్ నంబర్, జారీ తేదీ, గడువు తేదీని ప్రత్యేకంగా నమోదు చేసుకోవాలి.
- ఉద్యోగ ఒప్పందం, వీసా, రెసిడెన్సీ పర్మిట్, ఇన్సూరెన్స్ పత్రాల కాపీలు దగ్గర ఉంచుకోవాలి.
- కుటుంబ సభ్యులకు కూడా ఈ పత్రాల కాపీలు పంపించాలి.
- పాస్పోర్ట్ ఎవరి వద్ద ఉన్నా అవసరమైనప్పుడు వెంటనే పొందే అవకాశం ఉందో లేదో ముందే నిర్ధారించుకోవాలి.

## యజమాని పాస్పోర్ట్ ఇవ్వకపోతే?

యజమాని లేదా కంపెనీ ఉద్దేశపూర్వకంగా పాస్పోర్ట్ ఇవ్వకుండా ఉద్యోగిని ఇబ్బంది పెడితే మౌనంగా ఉండకూడదు. అలాంటి సందర్భాల్లో ముందుగా కంపెనీ మానవ వనరుల (HR) విభాగంతో లిఖితపూర్వకంగా మాట్లాడాలి. స్పందన లేకపోతే సంబంధిత దేశ కార్మిక శాఖ లేదా కార్మిక వివాద పరిష్కార సంస్థను సంప్రదించాలి. అవసరమైతే భారత రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ సహాయం కోరాలి.

## APNRT విజ్ఞప్తి

విదేశాల్లో ఉద్యోగం సంపాదించడం ఎంత ముఖ్యమో, మీ పాస్పోర్ట్పై మీ నియంత్రణ ఉండటం కూడా అంతే ముఖ్యం. పాస్పోర్ట్ అనేది కేవలం ఒక పుస్తకం కాదు. అది మీ చట్టబద్ధమైన గుర్తింపు, మీ స్వేచ్ఛకు ప్రతీక, మీ ప్రయాణ హక్కు, అత్యవసర సమయంలో మీ కుటుంబంతో మిమ్మల్ని కలిపే వారధి. ప్రవాసులు ఎలాంటి పరిస్థితుల్లోనూ భయపడకుండా మీ పాస్పోర్టును తిరిగి పొందేందుకు చట్టబద్ధమైన మార్గాలను అనుసరించాలని APNRT విజ్ఞప్తి చేస్తోంది. సమస్యలు ఎదురైనప్పుడు ఆలస్యం చేయకుండా సంబంధిత దేశ అధికారులను, భారత రాయబార కార్యాలయాన్ని మరియు సలహాల కోసం అవసరమైతే APNRTను సంప్రదించాలని సూచిస్తోంది.

పాస్పోర్ట్ అనేది భారత ప్రభుత్వ అధికారిక పత్రం. కానీ దానిపై చట్టబద్ధమైన వినియోగ హక్కు మీదే. ఎవరైనా దానిని మీపై ఒత్తిడి తీసుకురావడానికి ఉపయోగిస్తే మౌనంగా ఉండకండి. సమయానికి స్పందించండి. చట్టపరమైన సహాయం పొందండి. అప్రమత్తంగా ఉండండి.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# తైవాన్‌లో తెలుగు వెలుగులు

## తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ఏకత్వానికి ప్రతీకగా Taiwan Telugu Association




సాంకేతిక రంగంలో ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన తైవాన్‌లో తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక స్థానం కల్పిస్తూ Taiwan Telugu Association (TTA) విశేషంగా కృషి చేస్తోంది. తైవాన్‌లో నివసిస్తున్న తెలుగు వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి మధ్య స్నేహం, ఐక్యత, సాంస్కృతిక అనుబంధాన్ని బలోపేతం చేస్తోంది.2020 ఆగస్టు 15న స్థాపించబడిన Taiwan Telugu Association ఒక లాభాపేక్షలేని సంస్థగా తైవాన్‌లోని తెలుగు సమాజానికి సేవలందిస్తోంది. తెలుగు భాషను, మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ.. వాటిని భావితరాలకు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యం. టెక్నాలజీ, సెమీకండక్టర్లు, పరిశోధన, ఉన్నత విద్య, ఆధునిక తయారీ రంగాల్లో తైవాన్ ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ స్థానాన్ని కలిగి ఉంది. ఈ అవకాశాల కోసం భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది తెలుగు విద్యార్థులు, పరిశోధకులు, ఇంజినీర్లు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు, నిపుణులు తైవాన్‌కు వెళ్తున్నారు.విదేశీ గడ్డపై ఉన్నప్పటికీ తమ మాతృభాష, సంస్కృతి, సంప్రదాయాలకు దూరం కాకుండా ఉండేందుకు TTA ఒక ఆత్మీయ వేదికగా నిలుస్తోంది. తెలుగు సంస్కృతికి ప్రతీకలైన పండుగలను తైవాన్‌లో ఘనంగా నిర్వహిస్తూ TTA తెలుగు సంప్రదాయాలను సజీవంగా ఉంచుతోంది.ఉగాది, సంక్రాంతి, దసరా, దీపావళి, బతుకమ్మ సంబరాలు వంటి పండుగలను తెలుగు కుటుంబాలు, పిల్లలు, యువత కలిసి ఆనందంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విదేశాల్లో పెరుగుతున్న తెలుగు పిల్లలకు మన సంస్కృతి, పండుగలు, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తున్నారు. కేవలం సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా సమాజంలోని సభ్యుల మధ్య స్నేహబంధాలను పెంపొందించేందుకు TTA అనేక కమ్యూనిటీ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. క్రికెట్ టోర్నమెంట్లు, పిల్లల చెస్ పోటీలు, బ్యాడ్మింటన్

టోర్నమెంట్లు, పాట్‌లక్ సమావేశాలు, డ్రాయింగ్ పోటీలు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు వంటి విభిన్న కార్యక్రమాలతో తెలుగు సమాజాన్ని ఉత్సాహంగా, చురుకుగా ముందుకు తీసుకెళ్తోంది. తైవాన్‌లోని తెలుగు సమాజానికి, ఆంధ్రప్రదేశ్‌కు మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కూడా Taiwan Telugu Association తన వంతు పాత్ర పోషిస్తోంది. 2025లో తైవాన్‌లో జరిగిన AP Investment Roadshow సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో TTA ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీ కార్తికేయ మిశ్రా, IAS తదితర ప్రభుత్వ ప్రతినిధులతో పరస్పర చర్చలు జరిపి, తైవాన్‌లోని తెలుగు సమాజం మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేశారు. తైవాన్ కేవలం ఉద్యోగ, విద్య, వ్యాపార అవకాశాలకే కాదు.. అద్భుతమైన ప్రకృతి సౌందర్యానికి కూడా ప్రసిద్ధి. తైపీ 101, సన్ మూన్ లేక్, అలీషాన్, జియుఫెన్ వంటి పర్యాటక ప్రాంతాలతో పాటు తైవాన్‌లోని సందడిగా ఉండే నైట్ మార్కెట్లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటాయి.సాంకేతిక ప్రగతి, ఉన్నత విద్య, వృత్తిపరమైన అవకాశాలతో పాటు ప్రకృతి అందాలు, వై విధ్యమైన జీవనశైలి కలగలిసిన తైవాన్‌లో తెలుగు సమాజం తన ప్రత్యేకతను చాటుకుంటోంది.

విదేశీ గడ్డపై తెలుగు భాషను, సంస్కృతిని సజీవంగా ఉంచుతూ.. తెలుగు వారిని ఒక కుటుంబంలా కలుపుతూ.. అవసరమైన సందర్భాల్లో పరస్పరం సహకరిస్తూ Taiwan Telugu Association తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది.“ఎక్కడ ఉన్నా.. మనసంతా తెలుగే” అన్న భావనకు ప్రతిరూపంగా నిలుస్తూ, తైవాన్‌లో తెలుగు సమాజాన్ని ఏకం చేస్తున్న TTA భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షిద్దాం.తెలుగు భాషకు వారధిగా.. తెలుగు సంస్కృతికి ప్రతినిధిగా..తెలుగు సమాజానికి అండగా..తైవాన్‌లో Taiwan Telugu Association ప్రస్థానం కొనసాగుతోంది.

**– డా. మనోజ్ కుమార్ శ్రీరామోజు**

అధ్యక్షులు, Taiwan Telugu Association






info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

# ఏపీఎన్ఆర్టీ (APNRT) చొరవ:

## అత్యవసర సమయంలో రవిచంద్ర రెడ్డి కుటుంబానికి అండగా నిలిచిన APNRT బృందం:

అడిలైడ్ నివాసి అయిన శ్రీ రవిచంద్ర రెడ్డి గారి కుటుంబంలో తలెత్తిన అత్యవసర వైద్య పరిస్థితి (మెడికల్ ఎమర్జెన్సీ) కారణంగా భారత్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, వారి పాస్పోర్ట్ల పునరుద్ధరణ (Renewal) ప్రక్రియలో భాగంగా అప్పటికే ప్రతిపాదనలు VFS వద్ద ఉన్నాయి. ఈ సమస్యను వారు వెంటనే ఏపీఎన్ఆర్టీ (APNRT) బృందం దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులు ఇరువైపులా అధికారులతో సమన్వయం చేసుకుంటూ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.శుక్రవారం ఈ విషయం ఏపీఎన్ఆర్టీ దృష్టికి రాగా, వారాంతపు సెలవులు (Weekend) అయినప్పటికీ సోమవారం నాటికి పాస్పోర్టులు అందేలా బృందం ప్రత్యేక కృషి చేసింది. ముఖ్యంగా సిడ్నీ ఏపీఎన్ఆర్టీ సమన్వయకర్తలు భారత రాయబార కార్యాలయం (Indian High Commission/ Consulate) అధికారులతో మాట్లాడి, సకాలంలో స్పందించి పాస్పోర్ట్లను త్వరగా విడుదల చేయించడంతో వారి ప్రయాణానికి మార్గం సుగమమైంది. APNRT సభ్యులు చూపిన సమయస్ఫూర్తితో వారి సమస్యకు పరిష్కారం చూపబడి భారత్ కు తిరిగి రావడానికి మార్గం సులువు చేయబడింది. ఈ సంక్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచి, ఫోన్ ద్వారా మాట్లాడి సహాయం అందించిన మెల్బోర్న్ మరియు సిడ్నీ ఏపీఎన్ఆర్టీ సమన్వయకర్తలకు, అలాగే మొత్తం ఏపీఎన్ఆర్టీ బృంద సభ్యులందరికీ APNRT – Adelaide Coordinators మరియు రవిచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




NRT
ప్రవాసాంధ్రులకు
ప్రముఖ దేవాలయాల్లో
ప్రత్యేక దర్శనాల ఏర్పాటు
ఆంధ్రప్రదేశ్‌లోని ఈ 8 ప్రసిద్ధ దేవాలయాల దర్శన సేవలను
APNRTS ద్వారా ముందుగానే బుక్ చేసుకోవచ్చు
తిరుపతి
అన్నవరం
విజయవాడ కనకదుర్గ
ద్వారకా తిరుమల
శ్రీశైలం
కాణిపాకం వినాయక
శ్రీకాళహస్తి
సింహాచలం
ఇప్పుడే APNRTSలో రిజిస్టర్ చేసుకోండి, మరిన్ని వివరాలకు సంప్రదించండి
+91 8632340678
+91 8500027678
support@apnrts.com
www.apnrts.ap.gov.in



# APNRTS చొరవతో TTD దర్శనం పేరుతో జరిగిన మోసంపై పోలీసు కేసు నమోదు

ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ప్రవాసాంధ్రుడు శ్రీ భరత్ చంద్ర రావులపల్లి సోషల్ మీడియా ద్వారా TTD దర్శనం, కళ్యాణోత్సవ సేవ టికెట్లు ఇప్పిస్తామని కొంతమంది వ్యక్తులు చేసిన మోసపూరిత చర్యలపై APNRTS NRI సెల్ను ఆశ్రయించారు. పిటిషనర్ తెలిపిన వివరాల ప్రకారం, "రిథేష్" అనే పేరుతో వాట్సాప్ గ్రూప్ ద్వారా పరిచయమైన వ్యక్తి TTD దర్శనం, కళ్యాణ సేవ టికెట్లు ఇప్పిస్తానని నమ్మించి బాధితుల నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం అతని అసలు పేరు వి. ముని నిరంజన్ అని తెలిసినట్లు పిటిషనర్ పేర్కొన్నారు. టికెట్లను ఇప్పిస్తానని చెప్పి ఒక బాధితుడి సహోద్యోగి నుంచి ₹55,000/-, మరో వ్యక్తి నుంచి ₹72,000/- ఫోన్పే ద్వారా చెల్లింపులు చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం TTD వెబ్సైట్ నుంచి వచ్చినట్లుగా కనిపించే సందేశాలను పంపి, దర్శనం టికెట్లు నిర్ధారించబడినట్లు నమ్మించినప్పటికీ, వాస్తవంగా టికెట్లు అందించకపోవడంతో బాధితులు ఆర్థికంగా నష్టపోయారు. ఈ విషయంపై పిటిషనర్ APNRTS NRI సెల్ను ఆశ్రయించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదును పరిశీలించిన APNRTS NRI సెల్, ఆరోపణల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్కు మెమో ద్వారా ఫిర్యాదును పంపించి, మోసపూరిత కార్యకలాపాలు, డిజిటల్ లావాదేవీలు మరియు సంబంధిత వ్యక్తి గుర్తింపుపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరింది.

## APNRTS చొరవకు ఫలితం

APNRTS NRI సెల్ చొరవ, సమన్వయం మరియు నిరంతర ఫాలోఅప్తో, విశాఖపట్నం నగర పోలీసులు ఈ ఫిర్యాదుపై Cr.No.75/2026లో క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు కావడంతో డిజిటల్ లావాదేవీలు, మోసానికి సంబంధించిన అంశాలు మరియు నిందితుడి గుర్తింపుపై చట్టపరమైన విచారణకు మార్గం సుగమమైంది. బాధితులకు న్యాయం అందించడంతో పాటు, చట్టప్రకారం వారి నగదు రికవరీకి జరిగే అవకాశం ఏర్పడింది.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# ‘స్వర్ణాంధ్ర-2047’ లక్ష్య సాధనలో ప్రవాసాంధ్రులు చురుకైన భాగస్వాములు కావాలి...

## » ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర MSME, SERP, NRI సాధికారత మరియు సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్



‘స్వర్ణాంధ్ర-2047’ లక్ష్య సాధనలో ప్రవాసాంధ్రులు చురుకైన భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర MSME, SERP, NRI సాధికారత మరియు సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రవాసాంధ్రులను కోరారు. పెనాంగ్‌లో జరిగిన ఏషియా పసిఫిక్ తెలుగు ఫెడరేషన్ (APTF) కాన్ఫరెన్స్-2026కు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మలేషియాలోని తెలుగు ప్రవాసులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ విదేశాల్లో సంపాదించిన అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు, పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వినియోగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ప్రవాసాంధ్రులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్, తయారీ రంగం, పర్యాటకం, డిజిటల్ సేవలు వంటి రంగాల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు. రాబోయే కాలంలో ఏపీలో ₹30 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడం మరియు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాలను తెచ్చిందని వివరించారు. రాష్ట్రంలో స్టార్టప్‌లు, MSMEలను ప్రోత్సహించడానికి అమరావతి, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం లలో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్' ఏర్పాటు


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678



చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. యువత కోసం గ్లోబల్ మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లు, స్టార్టప్ నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. మలేషియా, సింగపూర్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా వంటి విదేశాల్లో ఉన్న తెలుగువారిని ఒక్కాతాటి పైకి తెచ్చేందుకు ఏపీటీఎఫ్ ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. మాతృభూమిని విడిచి దశాబ్దాలు గడుస్తున్నా.. మలేషియా తెలుగు అకాడమీ ద్వారా తెలుగు భాషను, కూచిపూడిని, ఉత్తరాంధ్ర శైలి కోలాట భజన వంటి జానపద కళలను భవిష్యత్తు తరాలకు అందిస్తున్న అక్కడి తెలుగు సమాజాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ తాత్కాలిక అధ్యక్షులు డాక్టర్ ఎస్ వెంకట ప్రతాప్, నిర్వహణ కమిటీ ఛైర్మన్ సత్యసూధకారన్, తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శివ సూర్యనారాయణ, నటుడు రచయిత తనికెళ్ళ భరణి అలాగే వివిధ దేశాలలో ఉంటున్న తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు. మలేషియాలో Telugu Expats Association of Malaysia (TEAM) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో కూడా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలేషియా తెలుగు ప్రవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అభిప్రాయాలు, రాష్ట్ర అభివృద్ధిలో వారి భాగస్వామ్యంపై చర్చించారు. APNRTS ద్వారా ప్రవాసాంధ్రులకు 24/7 హెల్ప్‌లైన్, NRI సెల్స్, పెట్టుబడి సదుపాయాలు, ప్రవాసాంధ్ర భరోసా బీమా వంటి సేవలు అందిస్తున్నామని మంత్రి వివరించారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలతో అనుబంధాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.



# APNRTs సేవలు

వ్యయప్రయాసలకోర్చి తమ పిల్లలను విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం కోసం పంపిస్తున్న తల్లిదండ్రులకు, కొన్ని అనుకోని దురదృష్టకర సంఘటనలు తీరని విషాదాన్ని మిగులుస్తున్నాయి. విదేశాలకు వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులు ప్రమాదవశాత్తు లేదా ఇతర అనారోగ్య కారణాలతో ప్రాణాలు కోల్పోయిన సందర్భాల్లో, వారి పార్థివ దేహాలను స్వదేశానికి తీసుకురావడం కూడా కుటుంబ సభ్యులకు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులతో కూడుకున్నదిగా మారుతోంది. ఇలాంటి అనుకోని పరిస్థితుల్లో కుటుంబాలకు కొంత ఆర్థిక భరోసా కల్పించేందుకు ముందస్తు జాగ్రత్తగా బీమా తీసుకోవడం ఎంతో అవసరం. విదేశాల్లో చదువుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కేవలం రూ.218/- వార్షిక ప్రీమియంతో ఒక సంవత్సరం బీమా రక్షణను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున APNRTS అందిస్తోంది. చిన్న మొత్తంతోనే ఊహించని సమయంలో ఎదురయ్యే ఆర్థిక భారాన్ని కొంతమేర తగ్గించుకునే అవకాశం ఈ పథకం కల్పిస్తుంది. ఇది లాభాపేక్ష లేని ప్రభుత్వ సంక్షేమ పథకం.

కేవలం సంవత్సరానికి రూ.218/-తో లభించే ఈ బీమాను ప్రతి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సద్వినియోగం చేసుకునేలా ఈ సమాచారాన్ని మీకు తెలిసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్నేహితులు మరియు సహ విద్యార్థులకు చేరవేయండి. విదేశాల్లోని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘాలు, తెలుగు సంఘాలు లేదా విద్యార్థుల కమ్యూనిటీ గ్రూపుల వివరాలు మీకు తెలిసి ఉంటే Insurance@apntrts.com కు ఇ-మెయిల్ ద్వారా పంపండి. మీరు పంచుకునే ఒక్క సమాచారం ఒక విద్యార్థికి భద్రతను, ఒక కుటుంబానికి ఆపద సమయంలో భరోసాను అందించవచ్చు.

**బీమా ప్రయోజనాలు:** విదేశాల్లో చదువుతున్న సమయంలో ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యం సంభవించినప్పుడు రూ.10,00,000/- వరకు ఆర్థిక సహాయం, ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు పార్థివ దేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి లేదా అంగవైకల్యం కారణంగా విద్యాభ్యాసం కొనసాగించలేని పక్షంలో విద్యార్థిని స్వదేశానికి తిరిగి తీసుకురావడానికి విమాన ఖర్చులు, వైద్య ఖర్చుల నిమిత్తం పాలసీ కాలంలో రూ.1,00,000/- వరకు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. వీలైనంత ఎక్కువమందికి ఈ సమాచారం చేరేవిధంగా మరియు విదేశాల్లో చదువుకుంటున్న ప్రతి AP విద్యార్థి ఈ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలనీ APNRT ప్రతి ఒక్కరిని విజ్ఞప్తి చేస్తోంది.



# అంతర్జాతీయ ప్రయాణికులకు

## కొత్త సౌలభ్యం




భారత్ నుంచి విదేశాలకు వెళ్లే అంతర్జాతీయ ప్రయాణికులకు ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ మరింత సులభతరం కానుంది. ఇకపై Boarding Passపై Immigration Officer ముద్ర (Stamp) వేయించుకోవాల్సిన అవసరం ఉండదు. ప్రయాణికులు తమ E-Boarding Passను మొబైల్ ఫోన్లో చూపించి ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ పొందవచ్చు. ప్రింటెడ్ Boarding Pass ఉన్నవారు కూడా దానిని చూపించవచ్చు. అయితే దానిపై ఇమ్మిగ్రేషన్ స్టాంప్ వేయరు. ఈ మార్పు భారతదేశంలోని అన్ని International Airportsకు వర్తిస్తుంది. ప్రస్తుతం ఉన్న విధానంలో అంతర్జాతీయ ప్రయాణికులు Immigration Counter వద్ద Boarding Pass చూపించి, దానిపై Immigration Officer ముద్ర వేయించుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం వల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతోందని, కొన్ని సందర్భాల్లో Stamp సరిగ్గా పడకపోవడం లేదా తప్పుగా పడటం వల్ల Boarding Passను చదవడంలో సమస్యలు వస్తున్నాయని అధికారులు గుర్తించారు. ఈ పరిస్థితి ని చక్క దిద్దడానికి ఈ మార్పు చేశారు. ఈ మార్పుతో అంతర్జాతీయ ప్రయాణికులకు ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ మరింత వేగంగా, సులభంగా మరియు డిజిటల్ విధానంలో పూర్తయ్యే అవకాశం ఉంది. ప్రవాసాంధ్రులు మరియు విదేశాలకు తరచుగా ప్రయాణించే వారికి ఈ మార్పు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతం చేయనుంది. 2026 సెప్టెంబర్ 1 నుండి ఈ క్రొత్త విధానం అందుబాటులోకి రానుంది. ఈ విధానం అమలుచేయడం ద్వారా : Boarding Pass అవసరం ఉండదని కాదు. Boarding Pass తప్పనిసరిగానే ఉంటుంది; దానిపై Immigration Stamp వేయించుకునే అవసరం ఉండదు.

# NRIs కోసం Digital KYC - SEBI కీలక ప్రతిపాదన




భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలనుకునే NRIs, OCIs మరియు విదేశాల్లో నివసిస్తున్న ఇతర అర్హత కలిగిన వ్యక్తులకు పెట్టుబడి ప్రక్రియను మరింత సులభతరం చేసే దిశగా SEBI (Securities and Exchange Board of India) కీలక ప్రతిపాదన చేసింది. ఈ ప్రతిపాదనపై SEBI ఆగస్టు 2026లో Consultation Paper విడుదల చేసింది. విదేశాల్లో నివసించే NRIs భారతీయ స్టాక్ మార్కెట్ లేదా ఇతర సెక్యూరిటీస్ మార్కెట్లో పెట్టుబడి పెట్టాలంటే KYC (Know Your Customer) ప్రక్రియ పూర్తి చేయాలి. ప్రస్తుతం కొన్ని సందర్భాల్లో భౌతిక పత్రాలు, ధృవీకరణ, అంతర్జాతీయ కొరియర్ ద్వారా డాక్యుమెంట్లు పంపడం వంటి ప్రక్రియల వల్ల ఖాతా ప్రారంభించడానికి ఎక్కువ సమయం పడుతోంది. ముఖ్యంగా విదేశాల్లో ఉన్న వ్యక్తులు భారతదేశంలో భౌతికంగా ఉండాల్సిన అవసరం ఏర్పడటం లేదా డిజిటల్ KYCలో భారతదేశంలోని latitude/ longitude వంటి వివరాలను నమోదు చేయాల్సి రావడం ఒక అడ్డంకిగా SEBI గుర్తించింది. ప్రతిపాదన అమల్లోకి వస్తే, అర్హత కలిగిన NRIs తాము నివసిస్తున్న దేశం నుంచే పూర్తిగా డిజిటల్ విధానంలో KYC ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది. భారత్కు వచ్చి KYC పూర్తి చేయాల్సిన అవసరం తగ్గుతుంది. విదేశాల నుంచే డిజిటల్గా ఖాతా ప్రారంభించే అవకాశం ఉంటుంది.వీడియో ఆధారిత ధృవీకరణ వంటి డిజిటల్ విధానాలను ఉపయోగించవచ్చు.అవసరమైన చోట e-Signature ద్వారా ప్రక్రియను పూర్తి చేయవచ్చు. పేపర్వర్క్, అంతర్జాతీయ కొరియర్, భౌతిక హాజరు వంటి ఇబ్బందులు తగ్గుతాయి. ప్రతిపాదనలో NRIs, Overseas Citizens of India (OCIs), అలాగే విదేశాల్లో నివసించే ఇతర అర్హత కలిగిన వ్యక్తులు ఉన్నారు. ఈ సౌకర్యం ముఖ్యంగా FATF (Financial Action Task Force) నిబంధనలకు అనుగుణంగా ఉన్న దేశాల్లో నివసించే అర్హత కలిగిన వ్యక్తులకు వర్తించేలా ప్రతిపాదించారు. ఈ మార్పు అమల్లోకి వస్తే, విదేశాల్లో ఉండే NRIsకు భారత స్టాక్ మార్కెట్ మరియు ఇతర ఆర్థిక మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడం మరింత సులభం కావచ్చు. ఖాతా ప్రారంభించే సమయం, పేపర్వర్క్ మరియు ఇతర పరిపాలనా అడ్డంకులు తగ్గే అవకాశం ఉంది. దీని ద్వారా భారతీయ మార్కెట్లలో NRI పెట్టుబడులు మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.



# యూఏఈలోని భారతీయ పౌరులకు advisory జారీ చేసిన భారత కాన్సులేట్ జనరల్

**విషయం:** ఎమర్జెన్సీ సర్టిఫికేట్/ఎగ్జిట్ పర్మిట్/ఎమిరేట్స్ ఐడీ/వీసా రెగ్యులరైజేషన్ పేరుతో అనధికార ఏజెంట్లు, వ్యక్తులు చేస్తున్న మోసపూరిత చర్యలపై హెచ్చరిక

1. వీసా క్రమబద్ధీకరణ, ఎమర్జెన్సీ సర్టిఫికేట్ లేదా వైట్ పాస్‌పోర్ట్ పొందడం, యూఏఈ నుంచి నిష్క్రమించేందుకు ఎగ్జిట్ పర్మిట్ లేదా ఔట్‌పాస్ పొందడం, ఎమిరేట్స్ ఐడీ పొందడం, ఉద్యోగం ఇప్పించడం వంటి విషయాల్లో సహాయం చేస్తామని చెప్పే అనధికార వ్యక్తులు/ఏజెంట్ల మోసాలకు యూఏఈలోని పలువురు భారతీయ పౌరులు, ముఖ్యంగా బ్లూ కాలర్ కార్మికులు గురవుతున్న విషయం భారత కాన్సులేట్ జనరల్ దుబాయ్ & నార్తర్న్ ఎమిరేట్స్ వారి దృష్టికి వచ్చింది.

2. ఈ మోసపూరిత ప్రక్రియలో భాగంగా, కొంతమంది వ్యక్తులు/ఏజెంట్లు బాధితులకు తెలియకుండా లేదా వారి అనుమతి లేకుండా వారి ముఖం మరియు వేలిముద్రలను స్కాన్ చేయించి, ఆ బయోమెట్రిక్ వివరాలను దుర్వినియోగం చేస్తూ, వారి పేరుతో మోసపూరిత ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం, బ్యాంకు ఖాతాలు తెరవడం, రుణాలు లేదా క్రెడిట్ కార్డులు పొందడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. దీని ఫలితంగా, బాధితులు తమకు తెలియని ఆర్థిక బకాయిలు లేదా లావాదేవీలకు బాధ్యత వహించాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. తద్వారా వారికి అనేక జరిమానాలు, ప్రయాణ నిషేధాలు (Travel Bans) విధించబడటంతో పాటు, కొన్ని సందర్భాల్లో జైలు శిక్షను కూడా ఎదుర్కోవాల్సి రావచ్చు.

3. మీ భద్రతను నిర్ధారించుకోవడానికి మరియు ఇలాంటి మోసాలకు గురికాకుండా ఉండేందుకు, భారతీయ పౌరులందరూ కింది సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించడమైనది:

ఎ) ఎట్టి పరిస్థితుల్లోనూ మీ పాస్‌పోర్ట్, ఎమిరేట్స్


info@apnrts.com www.apnrts.ap.gov.in /APNRTSOCIETY /APNRTSOfficial 24/7 APNRTS హెల్ప్‌లైన్ +91 863 2340678 +91 85000 27678

ఐడీ, బయోమెట్రిక్ సమాచారం (కంటి/ముఖ స్కాన్ లేదా వేలిముద్రలు), వ్యక్తిగత మరియు ఆర్థిక వివరాలను అనధికార వ్యక్తులు లేదా ఏజెన్సీలతో పంచుకోవద్దు.

బి) ఎగ్జిట్ పర్మిట్ (ఔట్‌పాస్), ఎమిరేట్స్ ఐడీ లేదా వీసా క్రమబద్ధీకరణ కోసం బయోమెట్రిక్ స్కాన్‌లు (కంటి/ముఖ స్కాన్ లేదా వేలిముద్రలు) అవసరమైన సందర్భాల్లో అధికారిక యూఏఈ ప్రభుత్వ కార్యాలయాలు/సౌకర్యాలు/కౌంటర్ల వద్ద మాత్రమే సమర్పించాలి.

యూఏఈ అధికారులచే అనుమతి పొందిన వారమని చెప్పుకునే ప్రైవేట్ వ్యక్తులు, ఏజెంట్లు లేదా థర్డ్ పార్టీ సేవా సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ మీ బయోమెట్రిక్ వివరాలను సమర్పించకండి.

సి) దుబాయ్‌లోని భారత కాన్సులేట్ జనరల్ మరియు అబుదాబిలోని భారత రాయబార కార్యాలయం, పాస్‌పోర్ట్ లేదా ఎమర్జెన్సీ సర్టిఫికేట్ జారీ కోసం దరఖాస్తుదారుల నుంచి ఎటువంటి వేలిముద్ర స్కాన్ లేదా ముఖం/కంటి స్కాన్‌ను కోరవు. కాన్సులేట్ లేదా రాయబార కార్యాలయం పేరుతో ఎవరైనా వ్యక్తి లేదా ఏజెంట్ ఇలాంటి బయోమెట్రిక్ వివరాలను కోరితే, అది మోసపూరిత చర్యగా భావించి, వారిని నమ్మకండి లేదా వారికి ఎటువంటి వివరాలను అందించకండి.

డి) అనధికార వ్యక్తి లేదా ఏజెంట్ ఎవరైనా బయోమెట్రిక్ డేటా లేదా ఎమిరేట్స్ ఐడీ కోరుతూ మిమ్మల్ని సంప్రదించినట్లయితే, వారి వివరాలను ధృవీకరించుకోవడానికి లేదా ఇతర సహాయం పొందడానికి ప్రవాసీ భారతీయ సహాయ కేంద్రం (Pravasi Bharatiya Sahayta Kendra) ను సంప్రదించండి.

టోల్ ఫ్రీ నంబర్: 80046342
WhatsApp / SMS: 00971543090571
ఇమెయిల్: pbsk.dubai@mea.gov.in

4. పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నివసిస్తున్న లేదా సందర్శిస్తున్న భారతీయ పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని భారత కాన్సులేట్ జనరల్ దుబాయ్ & నార్తర్న్ ఎమిరేట్స్ వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాంటి సేవలను అందిస్తామని చెప్పే వ్యక్తులు లేదా ఏజెన్సీల అధికారికతను, వారి వివరాలను ముందుగా ధృవీకరించుకోవాలని మరియు ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాన్ని వెంటనే భారత కాన్సులేట్ మరియు/లేదా సంబంధిత యూఏఈ అధికారులకు నివేదించాలని సూచించడమయినది.

(**31 ఆగస్టు 2026, దుబాయ్**)



# అమరావతి అభివృద్ధిపై

## ప్రపంచ బ్యాంక్ - ఆసియా అభివృద్ధి బ్యాంక్ సమీక్ష



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రపంచ బ్యాంక్ (World Bank–WB), ఆసియా అభివృద్ధి బ్యాంక్ (Asian Development Bank–ADB) ప్రతినిధుల బృందం వరుసగా రెండు రోజులు సమీక్షా సమావేశాలు నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (APCRDA) అధికారులతో కలిసి అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలపై బృందం విస్తృతంగా చర్చించింది.

ఈ సందర్భంగా ప్రధాన రహదారులు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, విద్యుత్ పంపిణీ, వరదనీటి నిర్వహణ, ప్రజా వినియోగ మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ప్రతినిధుల బృందం నిర్మాణ ప్రాంతాలను సందర్శించి, పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించింది. నిర్మాణ కార్మికులకు కల్పిస్తున్న భద్రతా చర్యలు, కార్మిక శిబిరాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ చర్యలు, అంతర్జాతీయ ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించింది.

ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సహకారంతో అమలు చేస్తున్న అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులు పారదర్శకత, నాణ్యత, సుస్థిరతకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నాయని అధికారులు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయడంతో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అమరావతిని ప్రపంచ స్థాయి, ఆధునిక, పర్యావరణహిత రాజధానిగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమీక్షా సమావేశాలు అమరావతి అభివృద్ధి కార్యక్రమాలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల మద్దతు కొనసాగుతోందనే విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, రాష్ట్ర రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేసే దిశగా కీలక అడుగుగా నిలిచాయి.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

## ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ

# మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC)

### APNRT సొసైటీ 24/7 హెల్ప్‌లైన్ – ఆగస్టు 2026 అప్డేట్




ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) యొక్క 24/7 హెల్ప్లైన్ సంస్థకు ముఖచిత్రంలా పనిచేస్తూ, సంవత్సరానికి 365 రోజులు, 24 గంటలు నిరంతరం అందుబాటులో ఉంటుంది. ఈ హెల్ప్లైన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాసులు (NRTs) యొక్క సమస్యలను పరిష్కరించడం, వారి అవసరాలను తీర్చడం, అవసరమైనప్పుడు సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. సగటున ప్రతి నెల 2,500కు పైగా కాల్స్ అందుకుంటూ, CRM మరియు WhatsApp కాల్స్ సహా సేవలు అందిస్తోంది.

ఆగష్టు 2026 నెలలో, NRTల అవసరాలను తీర్చడానికి మొత్తం 1637 కాల్స్ హెల్ప్లైన్ సిబ్బంది అటెండ్ చేశారు.

| |
|---|
| **మొత్తం కాల్స్: 1637** |
| **ఇన్కమింగ్ కాల్స్: 510** |
| **అవుట్బౌండ్ కాల్స్ :638** |
| **వాట్సాప్ కాల్స్ : 1637** |

MRC ఫిర్యాదులు (Grievances) –ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) హెల్ప్లైన్ ద్వారా ప్రతి నెల సగటున 25కు పైగా ఫిర్యాదులు అందుతుంటాయి. ఈ ఫిర్యాదులు ప్రధానంగా ఇబ్బందుల్లో ఉన్న NRT మైగ్రెంట్స్, వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విభాగాలు, ప్రజాప్రతినిధులు, జిల్లా పరిపాలన అధికారుల నుండి వస్తాయి. "MRC Grievances" అనేది APNRTS అందించే ఉచిత సేవ. ఇది ఇబ్బందుల్లో ఉన్న మైగ్రెంట్స్


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

మరియు వారి కుటుంబాలకు సహాయం చేయడానికి రూపొందించబడింది.

## పరిష్కార విధానం

ఫిర్యాదు స్వభావాన్ని బట్టి మైగ్రెంట్ ఉన్న దేశంలోని భారత రాయబార కార్యాలయానికి (Embassy of India) అధికారిక లేఖ/ఈమెయిల్ పంపబడుతుంది. కేసు వివరాలు తెలియజేసి, ప్రస్తుత పరిస్థితి తెలుసుకొని, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారు. ముఖ్యంగా వ్యక్తిని సురక్షితంగా భారతదేశానికి తిరిగి తీసుకురావడం (Repatriation) పై దృష్టి ఉంటుంది. ఆగష్టు 2026 నెలలో మొత్తం 36 వివిధ MRC ఫిర్యాదులు అందాయి. వాటి ప్రస్తుత స్థితి (status) ప్రకారం తగిన చర్యలు కొనసాగుతున్నాయి. MRC ఫిర్యాదు సేవలు విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు మైగ్రెంట్స్కు ఒక అత్యంత కీలక సహాయక వ్యవస్థగా నిలుస్తున్నాయి.

## MRC ఫిర్యాదులు వివరాలు - ఆగష్టు 2026:

**స్వదేశానికి పంపించడం (Repatriation) - 26**
**మృతదేహాల రవాణా - 19**

ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) విదేశాల్లో మరణించిన మైగ్రెంట్ల మృతదేహాలను లేదా అత్యంత తీవ్ర అనారోగ్యంతో ఉన్న స్ట్రెచర్పై ప్రయాణించాల్సిన రోగులను విమానాశ్రయం నుండి వారి స్వగ్రామం లేదా నివాస ప్రాంతానికి తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సేవను అందిస్తోంది. ఈ సేవ ద్వారా బాధిత కుటుంబాలకు అత్యవసర సమయంలో సహాయం అందిస్తూ, మృతదేహాలను గౌరవప్రదంగా ఇంటికి చేర్చే బాధ్యతను సంస్థ తీసుకుంటోంది. ఆగష్టు 2026 నెలలో APNRTS మొత్తం 19 ఉచిత అంబులెన్స్ సేవలను అందించింది.

ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) అందిస్తున్న టెంపుల్ ట్రావెల్ సేవ ద్వారా విదేశాల్లో నివసించే తెలుగు ప్రవాసులు (NRTs) తమ సెలవుల్లో స్వదేశానికి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్లోని పవిత్ర తీర్థక్షేత్రాలను దర్శించేందుకు ప్రత్యేక సహాయం అందించబడుతుంది. ఈ సేవలో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ 8 దేవాలయాలకు VIP దర్శనం సౌకర్యం మరియు వసతి ఏర్పాట్లు కల్పించబడుతున్నాయి. ఈ సేవ ద్వారా భక్తులు సౌకర్యవంతంగా మరియు ఆధ్యాత్మికంగా తమ యాత్రను పూర్తిచేసుకునేలా సహకారం అందుతోంది. ఆగస్టు 2026 నెలలో మొత్తం NRTలు మరియు వారి కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్లోని వివిధ దేవాలయాలలో, ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) సహా, దర్శనాలు పొందారు. ఈ విధంగా APNRTS టెంపుల్ ట్రావెల్ సేవ ప్రవాస తెలుగు ప్రజలకు ఆధ్యాత్మిక అనుభూతిని మరింత సులభతరం చేస్తోంది.

APNRTS అందిస్తున్న టెంపుల్ ట్రావెల్ సేవల ద్వారా దర్శనం చేసుకున్న తెలుగు ప్రవాసులకు (NRTs), శ్రీ వేంకటేశ్వర స్వామివారి హుండీ నుండి తీసిన పవిత్ర నాణేలను స్వామివారి పాదాల వద్ద ఉంచి ఆశీర్వదించి అందజేయడం జరుగుతోంది. ఈ పవిత్ర నాణేలను మీ శుభకార్యాలు, ప్రత్యేక సందర్భాలు మరియు ఆధ్యాత్మిక వేడుకలను మరింత మంగళమయంగా మార్చేందుకు APNRTS ప్రత్యేకంగా అందిస్తోంది. వివాహాలు, గృహప్రవేశాలు, పుట్టినరోజులు, నామకరణాలు మరియు ఇతర శుభ సందర్భాలలో భక్తి భావంతో, దైవ ఆశీస్సులతో ఈ పవిత్ర నాణేలను బహుమతిగా అందించండి.

| Temples | Letters | Pilgrims |
|---|---|---|
| TTD | 268 | 986 |
| Srikalahasti | 6 | 24 |
| Kanipakam | 5 | 18 |
| Indrakeeladri | 14 | 45 |
| Annavaram | 1 | 4 |
| Dwaraka Tirumala | 2 | 5 |
| Simhachalam | 2 | 7 |
| Srisailam | 6 | 21 |
| **Total** | **304** | **1110** |

విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రవాసులు అత్యవసర పరిస్థితుల్లో ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా లేదా సహాయం అవసరమైనా, దయచేసి క్రింది నంబర్లను సంప్రదించవలసిందిగా కోరుతున్నాము: 0863-2340678, 8500027678.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678




# తలకోన జలపాతం

## ప్రకృతి ఒడిలో పరవళ్లు తొక్కే జలధారల సోయగం

తలకోన కేవలం ఒక జలపాతం కాదు... ప్రకృతి, ఆధ్యాత్మికత, అడవి అందాలు కలిసిన అద్భుతమైన అనుభూతి. ప్రకృతి ఒడిలో పరవళ్లు తొక్కే జలధారల సవ్వడి... పచ్చని అడవుల అందాలు... ఆధ్యాత్మిక ప్రశాంతత – ఇదే తలకోన ప్రత్యేకత. ఆంధ్రప్రదేశ్లో ప్రకృతి అందాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులకు తలకోన జలపాతం ఒక అద్భుతమైన గమ్యస్థానం. తిరుపతి జిల్లాలోని నల్లమల కొండల ప్రాంతంలో, దట్టమైన అడవుల మధ్య కొలువైన ఈ జలపాతం ప్రకృతి ప్రేమికులను విశేషంగా ఆకర్షిస్తుంది. తిరుపతి నగరానికి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న తలకోన, ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి పర్యటనకు ప్రకృతి సోయగాన్ని జోడించే ప్రత్యేక ప్రదేశంగా నిలుస్తోంది. సుమారు 270 అడుగుల ఎత్తు నుంచి జాలువారే తలకోన జలపాతం ఆంధ్రప్రదేశ్లోనే అత్యంత ఎత్తైన జలపాతంగా అధికారిక జిల్లా

పర్యాటక సమాచారం పేర్కొంటోంది. శేషాచలం కొండల ప్రాంతం నుంచి ప్రవహించే నీరు రాతి కొండలపై నుంచి తెల్లని జలధారలుగా కిందకు దూకుతూ కనువిందు చేస్తుంది. జలపాతం చుట్టూ విస్తరించిన పచ్చని అడవులు, కొండలు, స్వచ్ఛమైన గాలి, జలధారల హోరు కలిసి సందర్శకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందిస్తాయి. తలకోన ప్రాంతం శ్రీ వేంకటేశ్వర జాతీయ ఉద్యానవనం పరిధిలో ఉంది. ఈ ప్రాంతం జీవవైవిధ్యానికి ప్రసిద్ధి చెందింది. దట్టమైన అడవుల్లో అనేక రకాల వృక్ష, జంతు, పక్షి జాతులు కనిపిస్తాయి. తలకోన జలపాతానికి సమీపంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం ఉంది. దీంతో ప్రకృతి సౌందర్యంతో పాటు ఆధ్యాత్మిక అనుభూతిని కూడా సందర్శకులు పొందవచ్చు. జలపాతం, అడవి, కొండలు, ఆలయం – ఇవన్నీ కలసి తలకోనను ప్రత్యేక పర్యాటక ప్రదేశంగా నిలబెడుతున్నాయి.కుటుంబంతో కలిసి ప్రకృతి అందాలను ఆస్వాదించాలనుకునేవారికి, ఫొటోగ్రఫీని ఇష్టపడేవారికి, అడవి వాతావరణంలో కొంత సమయం గడపాలనుకునేవారికి తలకోన ఆకర్షణీయమైన ప్రదేశం. అధికారిక పర్యాటక సమాచారంలో కూడా తలకోనను తిరుపతి జిల్లాలోని ముఖ్యమైన సహజ సౌందర్య ప్రదేశాల్లో ఒకటిగా గుర్తించారు. అటవీ ప్రాంతంలో ఉన్నందున తలకోన సందర్శించే ప్రతి పర్యాటకుడు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్లాస్టిక్, చెత్తను అడవుల్లో వదిలివేయకుండా, వన్యప్రాణులకు ఇబ్బంది కలిగించకుండా, అటవీశాఖ సూచనలు పాటిస్తూ పర్యటించడం ఎంతో ముఖ్యం. తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వైభవాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతి పర్యాటకుడు సందర్శించదగిన ప్రదేశాల్లో తలకోనకు ప్రత్యేక స్థానం ఉంది.




info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678


శుభ కార్యాలకు
॥ శ్రీవారి పవిత్ర నాణేలు ॥
APNRTS శ్రీ వారి హుండీ నుంచి వచ్చిన పవిత్ర నాణేలను ప్రవాసాంధ్రులకు అందిస్తోంది.
ఈరోజే పవిత్ర నాణేలను కొనుగోలు చేసి మీ శుభ సందర్భాల్లో ఉపయోగించండి.
శిశు జననం । విద్య । వివాహాలు । నూతన వ్యాపారం । గృహప్రవేశం
కిట్లు
రూ. 1000
రూ. 2000
పవిత్ర నాణేలను తిరుమల లేదా APNRTS ఆఫీస్ (తాడేపల్లి)లో పొందవచ్చు.
24/7 హెల్ప్ లైన్
ఇప్పుడే APNRTSలో నమోదు చేసుకోండి. మరిన్ని వివరాలకు సంప్రదించండి
+91 8632340678
+91 8500027678
support@apnrts.com
www.apnrts.ap.gov.in

# పండుగల సందడి.. వైవిధ్యాల సమ్మేళనం








ఆగస్టు నెల వచ్చిందంటేనే తెలుగు రాష్ట్రాల్లో పండుగల సందడి మొదలవుతుంది. ఒకవైపు దేశభక్తిని చాటే స్వాతంత్ర్య దినోత్సవం, మరోవైపు స్నేహబంధాలను గుర్తుచేసే స్నేహితుల దినోత్సవం, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే నాగ పంచమి, వరలక్ష్మీ వ్రతం, శ్రావణ పౌర్ణమి, సోదర–సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ (రాఖీ), ప్రకృతి–సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఓణం, మత సామరస్యాన్ని ప్రతిబింబించే మిలాద్–ఉన్–నబీ వంటి పర్వదినాలు ఒకే నెలలో రావడంతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.

స్నేహితుల దినోత్సవం స్నేహానికి ఉన్న విలువను,





జీవితంలో మంచి మిత్రుల ప్రాధాన్యతను గుర్తుచేస్తుంది. పరస్పర నమ్మకం, ఆప్యాయత, సహకారం వంటి విలువలను ఈ రోజు చాటుతుంది.

స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశభక్తి స్ఫూర్తిని నింపే జాతీయ పర్వదినం. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేసే రోజు ఇది.

నాగ పంచమి భారతీయ సంస్కృతిలో ప్రకృతి, జీవజాలం పట్ల గౌరవాన్ని ప్రతిబింబించే ముఖ్యమైన పర్వదినం. ఈ సందర్భంగా నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీ.

మిలాద్-ఉన్-నబీ ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని స్మరించుకునే పవిత్రమైన రోజు. ప్రేమ, శాంతి, సోదరభావం, మానవతా విలువలను గుర్తుచేసే ఈ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.

ఓణం ప్రధానంగా కేరళ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రముఖ పండుగ. పుష్పాలంకరణలు, సంప్రదాయ వేడుకలు, కుటుంబ సమ్మేళనాలతో ఈ పండుగ ప్రత్యేకతను సంతరించుకుంటుంది. తెలుగు రాష్ట్రాల్లోనూ వివిధ ప్రాంతాల్లో నివసించే మలయాళీ సమాజం ఓణం వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంది.

వరలక్ష్మీ వ్రతం శ్రావణ మాసంలో మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ముఖ్యమైన పర్వదినం. కుటుంబ సౌభాగ్యం, ఆరోగ్యం, శ్రేయస్సు కోసం వరలక్ష్మీదేవిని పూజించడం ఈ వ్రతం ప్రత్యేకత. శ్రావణ పౌర్ణమి ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా విశిష్టమైన రోజు. వివిధ ప్రాంతాల్లో తమ తమ సంప్రదాయాలకు అనుగుణంగా ఈ పౌర్ణమిని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

రాఖీ పౌర్ణమి – అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

భారతీయ సంస్కృతిలో కుటుంబ బంధాలకు, ఆత్మీయతకు ప్రత్యేక స్థానం ఉంది. అలాంటి పవిత్రమైన బంధాన్ని గుర్తుచేసే పండుగే రాఖీ పౌర్ణమి లేదా రక్షా బంధన్. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలోని





info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678



పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, అనురాగం, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ సంవత్సరం ఆగష్టు 28న ఈ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులందరు ఆనందంగా జరుపుకున్నారు. పండుగ రోజున సోదరి తన సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టి, అతని సుఖసంతోషాలను కోరుకుంటుంది. సోదరుడు ఆమెకు అండగా నిలుస్తానని, కష్టసుఖాల్లో తోడుంటానని హామీ ఇస్తాడు. రాఖీ ఒక సాధారణ దారం మాత్రమే కాదు.. ప్రేమ, నమ్మకం, బాధ్యత, ఆత్మీయతలతో కూడిన అనుబంధానికి ప్రతీక. రాఖీ సంప్రదాయానికి భారతీయ చరిత్ర, పురాణాల్లో అనేక కథనాలు ఉన్నాయి. సోదరసోదరీ బంధాన్ని మాత్రమే కాకుండా, పరస్పర గౌరవం, రక్షణ, స్నేహభావాన్ని కూడా ఈ పండుగ ప్రతిబింబిస్తుంది. కాలానుగుణంగా రాఖీ పండుగ కుటుంబ పరిధిని దాటి సామాజిక ఐక్యతకు కూడా ప్రతీకగా మారింది. ఉన్నత విద్య, ఉద్యోగాలు, వ్యాపారాల కోసం ఎంతోమంది తెలుగువారు విదేశాల్లో నివసిస్తున్నారు. వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నా.. రాఖీ పౌర్ణమి రోజున అన్నాచెల్లెళ్ల మనసులు మాత్రం ఒకటిగానే ఉంటాయి.వీడియో కాల్స్, ఆన్లైన్ గిఫ్ట్స్, కొరియర్ ద్వారా పంపే రాఖీలు, డిజిటల్ శుభాకాంక్షలతో విదేశాల్లో ఉన్న సోదరులు–సోదరీమణులు ఈ పండుగను ఆనందంగా జరుపుకుంటున్నారు. దూరం పెరిగినా బంధం మాత్రం మరింత బలపడుతోంది. సంప్రదాయ రాఖీలతో పాటు పర్యావరణహిత రాఖీలు, చేతితో తయారు చేసిన రాఖీలు, వ్యక్తిగత సందేశాలతో కూడిన రాఖీలు కూడా ప్రాచుర్యం పొందుతున్నాయి. రాఖీ పౌర్ణమి కేవలం ఒక పండుగ కాదు. “నువ్వు ఎక్కడ ఉన్నా. నీకు నేను అండగా ఉంటాను” అనే ఆత్మీయ సందేశాన్ని గుర్తుచేసే రోజు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, గౌరవం, బాధ్యతలను మరింత బలపరిచే ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపుతుంది. దూరాలు ఎంతైనా.. దేశాలు ఎన్ని మారినా.. రాఖీ బంధం ఎప్పటికీ ప్రత్యేకమే. అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి ప్రతి ఇంటా ప్రేమ, సంతోషం, సోదరభావాన్ని నింపుతుంది.

ఇలా స్నేహం, దేశభక్తి, భక్తి, కుటుంబ అనుబంధం, మత సామరస్యం, సంస్కృతి, సంప్రదాయాలు వంటి విభిన్న విలువలను ప్రతిబింబించే పండుగలు ఒకే నెలలో రావడంతో ఆగస్టు నెల ప్రత్యేకతను సంతరించుకుంది. పండుగల సందడి, కుటుంబ సభ్యుల కలయిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలతో ఆగస్టు నెల రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణాన్ని తీసుకు వచ్చింది.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678



## చేనేత వైభవం

# మంగళగిరి చేనేత – మగ్గంపై అల్లుకున్న మన సంస్కృతి

ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని చేనేత కళాకారులందరి గొప్పదనాన్ని తెలుసుకుందాం. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, జీవన విధానంలో చేనేతకు ప్రత్యేక స్థానం ఉంది. ఆధునిక యంత్రాల వినియోగం పెరుగుతున్నప్పటికీ, మగ్గంపై చేతితో నేసే వస్త్రాలకు ఉన్న ప్రత్యేకత, నాణ్యత, కళాత్మక విలువ ఇప్పటికీ చెక్కుచెదరలేదు. తరతరాలుగా తమ నైపుణ్యాన్ని కొనసాగిస్తూ వస్తున్న చేనేత కార్మికులు భారతీయ సంప్రదాయానికి నిజమైన వారసులు. ఆంధ్రప్రదేశ్ చేనేత రంగం కూడా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. మంగళగిరి, ఉప్పాడ, ధర్మవరం, వెంకటగిరి, చీరాల వంటి ప్రాంతాలు తమ ప్రత్యేక చేనేత ఉత్పత్తులతో రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తున్నాయి. వీటిలో మంగళగిరి చేనేతకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.

### మంగళగిరి – మగ్గాల పట్టణం

విజయవాడకు సమీపంలో ఉన్న మంగళగిరి పట్టణం ఆధ్యాత్మిక ప్రాధాన్యతతో పాటు చేనేత సంప్రదాయానికి కూడా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ చేనేత వృత్తి అనేక తరాలుగా కుటుంబ వారసత్వంగా కొనసాగుతోంది. మగ్గంపై నూలును అల్లుతూ రూపొందించే మంగళగిరి వస్త్రాల్లో సరళత, సొగసు, నాణ్యత ప్రత్యేకంగా కనిపిస్తాయి. ముఖ్యంగా వాటి ప్రత్యేక అంచులు, జరీ డిజైన్లు, సాంప్రదాయ నమూనాలు మంగళగిరి వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి.కాలానుగుణంగా చేనేత డిజైన్లలో మార్పులు వచ్చినప్పటికీ, మంగళగిరి నేతలోని సంప్రదాయ నైపుణ్యం మాత్రం కొనసాగుతోంది.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

చీరలు, దుపట్టాలు, డ్రెస్సు మెటీరియల్, షర్టింగ్ వంటి అనేక రకాల ఉత్పత్తులు నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రూపొందిస్తున్నారు. ఒక మంగళగిరి చేనేత వస్త్రం రూపుదిద్దుకోవడం వెనుక అనేక దశలు ఉంటాయి. నూలు ఎంపిక నుంచి రంగులు అద్దడం, నూలును సిద్ధం చేయడం, మగ్గాన్ని ఏర్పాటు చేయడం, డిజైన్ను రూపొందించడం, నేయడం, చివరకు వస్త్రాన్ని పూర్తి చేయడం వరకు ప్రతి దశలో నైపుణ్యం, ఓర్పు, శ్రమ అవసరం. మగ్గం ముందు గంటల తరబడి కూర్చొని పనిచేసే చేనేత కార్మికుల చేతుల్లోనే సాధారణ నూలు ఒక అందమైన వస్త్రంగా రూపాంతరం చెందుతుంది. అందుకే ప్రతి చేనేత వస్త్రం వెనుక ఒక కళాకారుడి సృజనాత్మకత, శ్రమ, కుటుంబ జీవనోపాధి దాగి ఉంటుంది. కాలం మారుతున్న కొద్దీ వినియోగదారుల అభిరుచులు కూడా మారుతున్నాయి. దీనికి అనుగుణంగా మంగళగిరి చేనేత రంగం కూడా కొత్త డిజైన్లు, ఆధునిక రంగులు, సమకాలీన ఫ్యాషన్కు సరిపోయే వస్త్రాలను అందిస్తోంది. సంప్రదాయ మగ్గాన్ని ఆధారంగా చేసుకుని ఆధునిక డిజైన్లను రూపొందించడం ద్వారా యువతను కూడా చేనేత వైపు ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆన్లైన్ మార్కెటింగ్, సోషల్ మీడియా, ఈ-కామర్స్ వేదికలు చేనేత ఉత్పత్తులకు కొత్త మార్కెట్లను అందిస్తున్నాయి.

## మంగళగిరి చేనేతకు ప్రత్యేక గుర్తింపు

మంగళగిరి చేనేత వస్త్రాలకు భౌగోళిక గుర్తింపు (GI) లభించడం ఈ సంప్రదాయ కళకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ప్రాంతీయ నైపుణ్యం, సంప్రదాయ పద్ధతులు, ప్రత్యేకమైన ఉత్పత్తుల గుర్తింపును కాపాడటంలో GI గుర్తింపు కీలకమైనది.ఈ గుర్తింపు మంగళగిరి చేనేత ఉత్పత్తులకు దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లలోనూ ప్రత్యేక గుర్తింపును పెంపొందించేందుకు సహాయపడుతోంది.

## చేనేతను ఆదరించడం అంటే కళాకారుడిని ఆదరించడం

చేనేత వస్త్రాన్ని కొనుగోలు చేయడం అనేది కేవలం ఒక ఉత్పత్తిని కొనుగోలు చేయడం కాదు. అది ఒక కళాకారుడి శ్రమకు విలువ ఇవ్వడం. ఒక చేనేత కుటుంబానికి జీవనోపాధికి తోడ్పడటం. ఒక సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం. "చేనేతను ధరిద్దాం – చేనేత కళాకారులను ఆదరిద్దాం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న ప్రవాసాంధ్రులు ఆంధ్రప్రదేశ్ చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించగలరు. విదేశాల్లో జరిగే తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలు, పండుగలు, వివాహాలు, ప్రత్యేక సందర్భాల్లో మంగళగిరి, ఉప్పాడ, ధర్మవరం, వెంకటగిరి వంటి ఆంధ్రప్రదేశ్ చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ద్వారా మన సంప్రదాయాన్ని ప్రపంచానికి పరిచయం చేయవచ్చు. ప్రవాసాంధ్రులు సోషల్ మీడియా ద్వారా చేనేత ఉత్పత్తులను పరిచయం చేయడం, స్థానిక తెలుగు సంఘాల్లో చేనేత ప్రదర్శనలకు ప్రోత్సాహం ఇవ్వడం, చేనేత ఉత్పత్తులను బహుమతులుగా అందించడం వంటి చర్యల ద్వారా మన కళాకారులకు అండగా నిలవవచ్చు. చేనేత రంగం కేవలం ఒక వృత్తి కాదు. ఇది మన చరిత్ర, సంస్కృతి, కళాత్మకత, కుటుంబ వారసత్వంతో ముడిపడిన జీవన విధానం. మగ్గం చప్పుడు ఆగిపోకుండా ఉండాలంటే చేనేత ఉత్పత్తులకు మార్కెట్, కళాకారులకు తగిన ఆదాయం, యువతలో ఈ వృత్తిపై ఆసక్తి పెరగడం ఎంతో అవసరం. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికుల కృషిని స్మరించుకుంటూ, స్థానిక కళను కొనుగోలు చేయడం, ఉపయోగించడం, ఇతరులకు పరిచయం చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించవచ్చు.

మంగళగిరి చేనేత – ఒక వస్త్రం కాదు ఒక వారసత్వం, మగ్గంపై అల్లుకున్న ప్రతి దారం మన సంస్కృతిని చెబుతుంది. ప్రతి చేనేత వస్త్రం ఒక కళాకారుడి కథను చెబుతుంది. ప్రతి కొనుగోలు ఒక చేనేత కుటుంబానికి భరోసానిస్తుంది. ప్రతి ప్రోత్సాహం ఒక సంప్రదాయాన్ని భావితరాలకు అందిస్తుంది.

N₹T
AP Non Resident Telugu Society

# AP NRIs

## మీ స్థానిక సమాచారాన్ని, అనుభవాలను ప్రపంచ తెలుగు వారితో పంచుకోండి

- తెలుగు సంఘాల కార్యక్రమాలు
- ఉద్యోగ అవకాశాలు
- మీరు నివసిస్తున్న దేశంలోని విశిష్టతలు
- సామాజిక & సాంస్కృతిక విశేషాలు
- పర్యాటక ఆకర్షణలు



**మీ వివరాలను APNRTSకి MAIL ద్వారా పంపండి**

మీ సమాచారాన్ని ప్రపంచ తెలుగు వారికి చేరవేసేలా **APNRTS E-MAGAZINEలో** మీ పేరు, ఫోటోతో ప్రచురించబడతాయి.

+91 08632340678 | +91 8500027678 | apnrtsnews@gmail.com | www.apnrts.ap.gov.in

# ఆహారమే ఔషధం
## తైత్తిరీయోపనిషత్తు చూపిన ఆహార సంస్కృతి



భారతీయ జీవన విధానంలో ఆహారం అనేది కేవలం ఆకలి తీర్చుకునే సాధనం కాదు; అది శరీరానికి, మనస్సుకు, జీవనానికి ఆధారం. అందుకే మన పూర్వీకులు "ఆహారమే ఔషధం" అనే భావనను వేల సంవత్సరాల క్రితమే తమ జీవన విధానంలో భాగం చేసుకున్నారు. ఆయుర్వేదం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఆహారానికి అత్యున్నత స్థానాన్ని కల్పించింది. అదే సమయంలో తైత్తిరీయోపనిషత్తు ఆహారాన్ని కేవలం భౌతిక పదార్థంగా కాకుండా, సృష్టి మరియు జీవనానికి మూలాధారంగా దర్శించింది. ఈ రెండు సంప్రదాయాలను పరిశీలిస్తే మన పూర్వీకుల ఆహార దృష్టి ఎంత శాస్త్రీయమైనదో, ఎంత తాత్వికమైనదో అర్థమవుతుంది.

"అన్నం బ్రహ్మ" — ఆహారానికి ఉపనిషత్తు ఇచ్చిన గౌరవం. తైత్తిరీయోపనిషత్తులో అన్నానికి అత్యంత ఉన్నతమైన స్థానం ఇవ్వబడింది. "అన్నం బ్రహ్మేతి వ్యజానాత్" అంటే అన్నమే బ్రహ్మస్వరూపమని తెలుసుకోవాలి అనే గొప్ప భావనను ఉపనిషత్తు ప్రతిపాదిస్తుంది. అన్నం ద్వారా జీవులు పుడతాయి, అన్నం ద్వారా జీవిస్తాయి, చివరకు అన్నంలోనే


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678



లీనమవుతాయి అనే జీవన సత్యాన్ని తైత్తిరీయోపనిషత్తు వివరిస్తుంది. అందుకే అక్కడ మరో ముఖ్యమైన సందేశం కనిపిస్తుంది. "అన్నం న నింద్యాత్" అన్నాన్ని నిందించకూడదు. ఇది కేవలం ఆహారాన్ని వృథా చేయకూడదనే సందేశం మాత్రమే కాదు. అన్నం పట్ల గౌరవం, కృతజ్ఞత, బాధ్యత ఉండాలని చెప్పే గొప్ప సందేశం. కాలానుగుణంగా వ్యక్తి శారీరిక స్వభావాన్ని అనుసరించి మంచి ఆహారాన్ని తగిన సమయానికి తగిన పరిమాణంలో స్వీకరించడం మంచిది. ఈ సందర్భంలో మంచి ఆహారమే ఆరోగ్యాన్ని నిలిపివుంచే మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఆహార విహారాదులే ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయి. భుజించడానికి రుచిని ఉపయోగించవచ్చు. అయితే రుచిగా ఉందని ఎక్కువగా భుజిస్తే అది ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అందుకే మితంగా హితంగా భుజించమని ఆరోగ్యశాస్త్రం చెబుతుంది. ప్రస్తుతం సమాజంలో కోకొల్లలుగా హోటళ్లు విస్తరిస్తున్నాయి. అదే విధంగా హాస్పిటళ్ళు వెలుస్తున్నాయి. ఆహారం తయారుచేసేటప్పుడు అది తయారుచేసే వ్యక్తి భావనలు ఆ ఆహారాన్ని స్వీకరించే వారిపై ప్రభావం చూపించే అవకాశం ఉంది. ఇంటి ఆహారమే ఒంటికి మంచిది. రకరకాల ఈవెంట్లు, ఫంక్షన్లలో ఏ విధంగా ఆహారాన్ని దుర్వినియోగం చేస్తున్నారో చూస్తున్నాం. ఇది మన భారతీయ సంస్కృతికి, మన ఉపనిషత్తులు నేర్పించిన జీవన విధానానికి విరుద్ధం.

## ఆహారమే ఆరోగ్యానికి ఆధారం

ఆయుర్వేదంలో "హితాహార" మరియు "మితాహార" భావనలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. మన శరీరానికి అనుకూలమైన ఆహారాన్ని తగిన పరిమాణంలో, తగిన సమయంలో తీసుకోవడం ఆరోగ్య సంరక్షణలో ముఖ్యమైన అంశంగా భావించబడింది. ఆయుర్వేద దృష్టిలో ప్రతి వ్యక్తి శరీర నిర్మాణం, జీర్ణశక్తి, వయస్సు, ఋతువు, జీవనశైలిని పరిగణనలోకి తీసుకుని ఆహారాన్ని ఎంచుకోవాలి. ఒకరికి అనుకూలమైన ఆహారం మరొకరికి అదే విధంగా అనుకూలించకపోవచ్చు. అందుకే ఆహారం కూడా వ్యక్తికి, కాలానికి, పరిస్థితికి అనుగుణంగా ఉండాలి అనే సూత్రం ఆయుర్వేదంలో కనిపిస్తుంది. మంచి ఆహారం కేవలం శారీరికంగానే కాకుండా మానసికంగానూ ప్రభావం చూపిస్తుంది. ఎక్కువ కారం, పులుపు, చేదు, మసాలాలు వ్యక్తిలోని రజోగుణాన్ని పెంపొందించేందుకు తోడ్పడతాయి. వీటిని మితంగా తీసుకోవడమే మంచిది.

తైత్తిరీయోపనిషత్తు మనిషి ఉనికిని అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలుగా వివరిస్తుంది. అందులో మొదటిది అన్నమయ కోశం. ఇది మన శరీరం అన్నంతో నిర్మితమైందనే గాఢమైన భావనను తెలియజేస్తుంది. మనము తీసుకునే ఆహారం శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. శరీరం మనస్సుపై ప్రభావం చూపుతుంది. అందువల్ల ఆహారం విషయంలో జాగ్రత్త అనేది కేవలం శారీరక ఆరోగ్యానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు; అది మనస్సు, జీవనశైలి, ఆలోచనా విధానంతో కూడా సంబంధం కలిగి ఉంటుంది.మనం తీసుకున్న ఆహారం 28 రోజులకు మనస్సుగా పరిణమిస్తుంది. మంచి ఆహారం మంచి భావనలను కలిగిస్తే విరుద్ధమైన ఆహారం మన జీవితానికి ఇబ్బందులను కలుగచేసే భావనలను కలిగించవచ్చు.

"అన్నం బహు కుర్వీత" – అందరికీ ఆహారం తైత్తిరీయోపనిషత్తులోని మరో గొప్ప సందేశం: అంటే అన్నాన్ని సమృద్ధిగా ఉత్పత్తి చేయాలి అనే


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

భావన. ఇది వ్యక్తిగత ఆహారం గురించి మాత్రమే కాదు. సమాజంలో ఎవ్వరూ ఆకలితో ఉండకూడదనే సామాజిక బాధ్యతను కూడా గుర్తుచేస్తుంది. మన భారతీయ సంస్కృతిలో అందుకే అన్నదానంకు అత్యున్నత స్థానం లభించింది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఒక గొప్ప మానవతా ధర్మంగా భావించబడింది.

## ఋతువుకు అనుగుణంగా ఆహారం

ఆయుర్వేదం ఋతుచర్యకు ప్రాధాన్యం ఇస్తుంది. ప్రకృతిలో మార్పులకు అనుగుణంగా మన ఆహారం, జీవనశైలి కూడా మారాలని సూచిస్తుంది. వేసవిలో శరీరానికి తగిన ద్రవపదార్థాలు, తేలికైన ఆహారం; చలికాలంలో శరీరానికి తగిన శక్తిని అందించే ఆహారం వంటి విధంగా కాలానుగుణమైన ఆహార పద్ధతిని పాటించడం భారతీయ సంప్రదాయంలో కనిపిస్తుంది. నేటి కాలంలో కూడా సీజనల్గా లభించే తాజా, స్థానిక ఆహార పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఆరోగ్యకరమైన ఆహార విధానంలో ఒక ముఖ్యమైన భాగంగా భావించవచ్చు. మన పూర్వీకులు ఏమి తినాలి అనే విషయంతో పాటు ఎలా తినాలి, ఎంత తినాలి, ఎప్పుడు తినాలి అనే విషయాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చారు. ఆహారాన్ని గౌరవించడం, ప్రశాంతంగా భుజించడం, మితంగా తినడం, జీర్ణశక్తిని పరిగణనలోకి తీసుకోవడం వంటి అలవాట్లు మన సంప్రదాయంలో భాగంగా ఉన్నాయి. నేటి వేగవంతమైన జీవనశైలిలో టీవీ, మొబైల్ చూస్తూ తొందరగా తినడం, సమయానికి భోజనం చేయకపోవడం, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు పెరుగుతున్నాయి. ఇవి మన ఆహార సంస్కృతిలో వచ్చిన మార్పులకు ఉదాహరణలు. హడావిడిగా ఆహారం తీసుకోవడం మంచిది కాదు. దీనివల్ల అజీర్తి, కడుపులో ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. వయస్సు పెరిగేకొద్దీ ఘనపదార్థాలను తగ్గించి ద్రవ పదార్థాలను ఆహారంగా స్వీకరించడం మంచిది.



## ఆహారం ఔషధంగా మారాలంటే...

ఆహారాన్ని ఔషధంగా భావించడం అంటే అనారోగ్యం వచ్చినప్పుడు మందులకు బదులుగా ఆహారాన్ని ఉపయోగించడం అని కాదు. సరైన ఆహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అనే నివారణాత్మక దృక్పథమే అసలు భావం. తాజా, సహజమైన, సమతుల్యమైన ఆహారం తగిన పరిమాణం సరైన సమయం, వ్యక్తిగత శరీర స్వభావానికి అనుగుణమైన ఆహారం, ఇవన్నీ ఆరోగ్య సంరక్షణలో ముఖ్యమైన అంశాలు. ఆయుర్వేదం మనకు "హితమైన, మితమైన ఆహారం" యొక్క ప్రాముఖ్యతను చెబితే, తైత్తిరీయోపనిషత్తు "అన్నం బ్రహ్మ" అంటూ ఆహారానికి ఆధ్యాత్మిక గౌరవాన్ని అందిస్తుంది. ఒకటి ఆరోగ్యాన్ని నేర్పుతుంది; మరొకటి ఆహారం పట్ల గౌరవాన్ని నేర్పుతుంది. రెండింటి అంతరార్థం ఒక్కటే అన్నాన్ని గౌరవించాలి, వృథా చేయకూడదు, ప్రకృతికి అనుగుణంగా జీవించాలి, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలి. మన పూర్వీకులు అన్నాన్ని కేవలం భోజనంగా చూడలేదు. అది జీవనాధారం, ఆరోగ్యానికి పునాది, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి ప్రతీక.


# భక్తుల చెంతకే
# అమ్మవారి ఆశీస్సులు

## NRIల కోసం ప్రత్యేక పూజా సేవలు

విజయవాడ **శ్రీ కనకదుర్గ** అమ్మవారి దివ్య పూజలను మీరు నివసిస్తున్న దేశంలోనే, మీ ఇంటిలో గానీ లేదా మీ కమ్యూనిటీలో గానీ నిర్వహించుకునే సదవకాశం.

APNRTS సమన్వయంతో పండితులు మీ వద్దకే వచ్చి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు

మరిన్ని వివరాల కోసం **APNRTS**ను సంప్రదించండి.



## విద్యార్థుల కొరకు ప్రయోజనాలు:
(ప్రీమియం Rs.218/- ఒక సంవత్సరానికి)
(వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య)

### ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన

- **బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల ఆర్థిక సహాయం**
- ప్రమాదం వలన మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించడానికి లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకునితో పాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

### ప్రమాదం వలన సంభవించే గాయాల వల్ల అస్వస్థతకు గురైతే

- ప్రమాదం వలన సంభవించే గాయాలకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల క్రింద లక్ష రూపాయల వరకు చెల్లింపు
- **ప్రమాదంకు గురై చదువు కొనసాగించడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే ఆ వ్యక్తికి, ఒక సహాయకునికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు**

**కావాల్సిన పత్రాలు/ డాక్యుమెంట్స్ (ఉద్యోగులు, వలస కార్మికులు మరియు విద్యార్థుల కొరకు):**

- పాస్‌పోర్ట్ ఫ్రంట్ పేజీ
- పాస్‌పోర్ట్ బ్యాక్ పేజీ
- ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా లేదా సివిల్ ఐడీ లేదా అకామా లేదా ఆఫర్ లెటర్)

24/7

మరిన్ని వివరాలకు
APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్
**+91 863 2340678**

వాట్సాప్ నెంబర్
**+91 8500027678**

insurance@apnrts.com ను సంప్రదించగలరు

"ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి మరియు భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, APNRT సొసైటీ ద్వారా **"ప్రవాసాంధ్ర భరోసా బీమా"** పథకాన్ని అందిస్తోంది.



apnrts.ap.gov.in /APNRTS /APNRTSOfficial

## ఈ బీమా పొందాలంటే

18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన, ఉద్యోగులు, వలస కార్మికులు 3 సంవత్సరాలకు కేవలం రూ. 590/-లు మరియు విద్యార్థులు ఒక (01) సంవత్సరానికి కేవలం రూ.218/-లు చెల్లించి ఈ బీమా పొందవచ్చు

## ఉద్యోగులు, వలస కార్మికుల కొరకు ప్రయోజనాలు:
(ప్రీమియం Rs.590/- 3 సంవత్సరాలకు) (వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య)

### ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన

- **బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ. 10 లక్షల ఆర్థిక సహాయం**
- ప్రమాదం వలన మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించడానికి లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకునితో పాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
- **ప్రమాదం వలన మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన వారి కుటుంబ సభ్యులకు ఆసుపత్రి ఖర్చుల క్రింద బీమా కాలపరిమితి వరకు సంవత్సరానికి రూ. 50 వేల వరకు చెల్లింపు**




### కంపెనీ యాజమాన్యంతో న్యాయపరమైన సమస్యలకు

ఉద్యోగ సమయంలో కంపెనీ యాజమాన్యంతో ఏదైనా సమస్యలు తలెత్తినట్లైతే, ఆ సమస్యల పరిష్కారానికి అయ్యే **న్యాయ పరిష్కార ఖర్చుల క్రింద రూ.45 వేల వరకు చెల్లింపు**

### ప్రమాదం వలన సంభవించే గాయాలు / అస్వస్థతకు గురైతే

- **ప్రమాదం వలన సంభవించే గాయాలు/ అస్వస్థత చికిత్సకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల క్రింద లక్ష రూపాయల వరకు చెల్లింపు**
- ప్రమాదం/అస్వస్థతకు గురై ఉద్యోగం చేయడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే ఆ వ్యక్తికి, ఒక సహాయకునికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

### మహిళా ఉద్యోగులకు

బీమా చేయబడిన మహిళా ప్రవాసాంధ్రులు (ఉద్యోగులు) **బీమా కాలపరిమితిలో సాధారణ ప్రసూతి ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ. 35 వేల** వరకు లేదా **సిజేరియన్ ఆపరేషన్ ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ. 50 వేల** వరకు చెల్లింపు



# బందరు హల్వా

ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ తీపి వంటకాలలో బందరు హల్వాకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. కృష్ణా జిల్లా తీరప్రాంతంలోని మచిలీపట్నం (బందరు) పేరుతో ప్రసిద్ధి చెందిన ఈ హల్వా, తన ప్రత్యేకమైన రుచి, మెత్తని ఆకృతి, తియ్యని సువాసనతో తరతరాలుగా ఆహార ప్రియులను ఆకట్టుకుంటోంది.

## బందరు హల్వా ప్రత్యేకత

సాధారణ హల్వాలతో పోలిస్తే బందరు హల్వాకు తయారీ విధానమే ప్రత్యేకత. పిండి లేదా గోధుమ ఆధారిత పదార్థం, పంచదార, నెయ్యి, ఏలకుల వంటి పదార్థాలను సరైన మోతాదులో ఉపయోగించి, నెమ్మదిగా ఉడికిస్తూ కలుపుతూ తయారు చేస్తారు. హల్వా తయారీలో సహనం, అనుభవం, సరైన పాకం ఎంతో ముఖ్యం. పదార్థాలను నిరంతరం కలుపుతూ, సరైన స్థాయిలో నెయ్యి కలిపి పాకానికి తీసుకువచ్చినప్పుడు హల్వాకు ప్రత్యేకమైన మెత్తదనం, మెరుపు, రుచి వస్తాయి. మచిలీపట్నం పట్టణానికి చారిత్రకంగా వ్యాపార, సాంస్కృతిక ప్రాధాన్యత ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు బందరును సందర్శించినప్పుడు స్థానికంగా ప్రసిద్ధి చెందిన తీపి పదార్థాలను రుచి చూడటం ఒక ఆనవాయితీ. అందులో బందరు హల్వా ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది.కా లక్రమేణా బందరు హల్వా పేరు మచిలీపట్నం పరిధిని దాటి ఆంధ్రప్రదేశ్లోని ఇతర ప్రాంతాలకు, దేశంలోని వివిధ




info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

నగరాలకు కూడా విస్తరించింది. పండుగలు, వివాహాలు, కుటుంబ వేడుకలు, శుభకార్యాల సందర్భంగా బందరు హల్వాను బహుమతిగా ఇవ్వడం కూడా కనిపిస్తుంది. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ప్రాంతపు రుచిని గుర్తుగా తీసుకెళ్లే సంప్రదాయంలో కూడా బందరు హల్వాకు స్థానం ఉంది. విదేశాల్లో నివసించే తెలుగు వారికి స్వదేశపు వంటకాల రుచి ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుంది. బందరు హల్వా వంటి సంప్రదాయ తీపి వంటకాలు ఆంధ్రప్రదేశ్ పట్ల ఉన్న అనుబంధాన్ని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తాయి. తెలుగు పండుగలు, కుటుంబ సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఇటువంటి సంప్రదాయ వంటకాలను పరిచయం చేయడం ద్వారా మన ఆహార సంస్కృతిని భావితరాలకు అందించవచ్చు.

## బందర్ హల్వా తయారీ విధానం

బందర్ హల్వా తయారీలో గోధుమలు, పంచదార, నెయ్యి ప్రధాన పదార్థాలు. సంప్రదాయ పద్ధతిలో తయారు చేస్తే కొంత సమయం, ఓపిక అవసరం. హల్వాకు వచ్చే ప్రత్యేకమైన మెత్తదనం, మెరుపు, రుచి సరైన పాకం వల్ల వస్తాయి.

## కావలసిన పదార్థాలు

- గోధుమలు – 500 గ్రాములు
- పంచదార – 500–600 గ్రాములు
- నెయ్యి – 200–250 గ్రాములు
- జీడిపప్పు – 50 గ్రాములు
- ఏలకుల పొడి – ½ టీ స్పూన్
- నీరు – అవసరమైనంత

## తయారీ విధానం

గోధుమలను శుభ్రంగా కడిగి 8–10 గంటలు నీటిలో నానబెట్టాలి. నానిన గోధుమలను కొద్దిగా నీరు కలిపి మెత్తగా రుబ్బాలి. ఈ మిశ్రమాన్ని పలుచని వస్త్రం లేదా జల్లెడతో వడకట్టి గోధుమ పాలు తీసుకోవాలి. మిగిలిన పిండిలో మళ్లీ నీరు కలిపి వడకట్టి పాలను తీసుకోవచ్చు. గోధుమ పాలను మందపాటి గిన్నెలో వేసి, మధ్యస్థ మంటపై నిరంతరం కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం క్రమంగా చిక్కబడుతుంది. మిశ్రమం చిక్కబడిన తర్వాత పంచదార వేసి బాగా కలపాలి. పంచదార కరిగిన తర్వాత హల్వా మళ్లీ కొద్దిగా పలుచగా అవుతుంది. ఇప్పుడు నెయ్యిని కొద్దికొద్దిగా వేస్తూ నిరంతరం కలపాలి. ఒకేసారి మొత్తం నెయ్యి పోయకుండా విడతలుగా వేస్తే హల్వా మంచి ఆకృతిలో వస్తుంది. హల్వా గిన్నెకు అంటుకోకుండా విడిపడుతూ, నెయ్యి కొద్దిగా బయటకు కనిపిస్తూ, మెత్తగా మరియు పారదర్శకంగా మారే వరకు ఉడికించాలి. ఇదే అత్యంత ముఖ్యమైన దశ. ఏలకుల పొడి, నెయ్యిలో వేయించిన జీడిపప్పు వేసి కలపాలి. నెయ్యి రాసిన ప్లేట్లో హల్వాను పోసి సమంగా పరచాలి. కొద్దిసేపు చల్లారిన తర్వాత ముక్కలుగా కట్ చేసి వడ్డించవచ్చు.

## రుచికి ముఖ్యమైన చిట్కా

బందర్ హల్వాకు అసలు ప్రత్యేకత నెమ్మదిగా ఉడికించడం, నిరంతరం కలపడం, నెయ్యిని సరైన సమయంలో విడతలుగా కలపడం. మంట ఎక్కువగా ఉంటే కింద అంటుకునే అవకాశం ఉంటుంది; అందుకే ఓపికగా మధ్యస్థ/తక్కువ మంటపై తయారు చేయడం మంచిది.



వేడి వేడి బందర్ హల్వా – నెయ్యి సువాసనతో, మెత్తని పాకంతో, మచిలీపట్నం సంప్రదాయ రుచిని గుర్తుచేసే మధురమైన వంటకం!



# మొల్ల

## తెలుగు సాహిత్యంలో తొలి మహిళా కవయిత్రుల్లో ఒకరు

ఆతుకూరి మొల్ల తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన ప్రముఖ మహిళా కవయిత్రి. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆమె, సంస్కృత పాండిత్యం లేకపోయినా తన సహజమైన తెలుగు భాషా ప్రతిభతో "మొల్ల రామాయణం" రచించి గొప్ప కీర్తిని సంపాదించారు. 15వ–16వ శతాబ్దాల మధ్యకాలానికి చెందిన కవయిత్రిగా ఆమెను భావిస్తారు. మొల్లకు శ్రీరాముడిపై గొప్ప భక్తి ఉండేది. ఆ భక్తి ఫలితంగానే ఆమె రామాయణాన్ని తెలుగులో రచించాలని సంకల్పించారు. అప్పట్లో రామాయణాన్ని సంస్కృతంలో, అలాగే పాండిత్యపూర్వకమైన భాషలో రచించడం ఒక సంప్రదాయం. కానీ మొల్ల సాధారణ ప్రజలు సులభంగా అర్థం చేసుకునే సరళమైన తెలుగు పద్యాలలో రామకథను చెప్పింది. మొల్ల రామాయణంలో శ్రీరాముని గుణగణాలు,సీతారాముల అనుబంధం,హనుమంతుని భక్తి, రావణుడి అహంకారం, ధర్మం–అధర్మం మధ్య సంఘర్షణ వంటి అంశాలను అందమైన పద్యాలతో వివరించారు. ఆమెకు సంస్కృత పదాల ప్రదర్శన కంటే, పాఠకుడి హృదయానికి నేరుగా చేరే సహజమైన తెలుగు ముఖ్యం. అందుకే ఆమె రామాయణం పండితులకే కాకుండా సామాన్య ప్రజలకు కూడా సులభంగా అర్థమయ్యేలా ఉంటుంది. మొల్ల జీవించిన కాలంలో స్త్రీలు సాహిత్య రంగంలోకి రావడం అంత సాధారణమైన విషయం కాదు. అలాంటి సమయంలో ఒక మహిళ స్వయంగా ఒక మహాకావ్యమైన రామాయణాన్ని తెలుగులో రచించడం ఆమె అసాధారణ ప్రతిభకు నిదర్శనం. అందువల్ల మొల్లను తెలుగు సాహిత్యంలో మహిళా రచయితలకు మార్గదర్శకురాలిగా భావిస్తారు. మొల్ల తన కవిత్వానికి రాజుల ప్రశంసల కంటే భగవంతుని అనుగ్రహమే ప్రధానమని భావించిన కవయిత్రిగా ప్రసిద్ధి చెందారు.ఆమె రచనలో కనిపించే వినయం, భక్తి, ఆత్మవిశ్వాసం ఆమె వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయి.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678




Powered by NamastheAndhra.com


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678